జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శుక్రవారం 19 12 2025
సంపుటి 1 సంచిక 28
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

**విలేకరులు కావలెను**

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు

7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



**అత్తాఅల్లుళ్లు.. ఇద్దరు ఉప సర్పంచే..!** 4

అభినందిస్తున్న రెండు గ్రామాలు ప్రజలు. దశ ఎల్లారెడ్డిపేట :ఆ జంట గ్రామాల్లో అత్తాఅల్లుళ్లు ఉప సర్పంచులు అయ్యారు.



**ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్ అమ్మకాలు.** 5

దశ, న్యూ ఢిల్లీ:రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్ కం పెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది.



**పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించాం.** 4

రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది: రేవంత్ రెడ్డి.



## నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు!

**దశ, ఇబ్రహీం పట్నం :**

సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల గ్రామాలలోభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులకు తమ ఓటు వేసి విజయం అందించిన ప్రతీ ఒక్కరికీ రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్రయూత్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు & వార్డు సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారని ఆశిస్తున్నామన్నారు.

# పంచాయితీ విన్నర్ కాంగ్రెస్

**12వేలకుపైగా పంచాయతీల్లో సర్పంచ్ పదవులు.**

**ఆరేడు వందల పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్.**

**విజయం వెనుక వ్యూహం- సీఎం ఇమేజ్, సమన్వయం.**

**పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్..?**



*తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజేతగా నిలిచింది. 12వేలకుపైగా పంచాయతీల్లో సర్పంచ్ పదవులు, వార్డు సభ్యుల పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. అనేక సవాళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధించింది. 55 శాతం వరకూ పంచాయతీల్లో అంటే దాదాపుగా 7వేలకుపైగా పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. మరో ఆరేడు వందల పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ గెలిచారు. వారంతా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ..కాంగ్రెస్ సాధించిన పంచాయతీల్లో సగం సాధించింది. బీజేపీ మరీ తీసికట్టుగా ఏమీ లేదు. పర్వాలేదనుకునే స్థాయిలోనే పంచాయతీలను సాధించింది.*

**దశ, హైదరాబాద్:**

అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విన్నర్ గా నిలిచింది.జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో వచ్చిన విజయంతో ధైర్యం తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పెద్దగా ఎన్నికల్లో టాపిక్ కాకుండా ఎన్నికలు జరిపించేసింది. నిజానికి స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే నిర్వహిస్తామని గతంలో వాగ్దానాలు చేశారు. ఇలాంటి పరిస్థితితో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టిగా పోరాడారు. బలమైన నేతలు ఉన్న చోట.. బీఆర్ఎస్ నేతలు తమ సర్పంచ్ అభ్యర్థులకు ఆర్థికంగా కూడా సాయం అందించారు. ఇది కలసి వచ్చింది. ఎలా చూసినా.. భారత రాష్ట్ర సమితి జావ కారిపోలేదు. గట్టిగానే పోరాడి నిలబడింది. ఇది రాబోయే రోజుల్లో పోరాటానికి సరిపోతుంది.గ్రామ స్థాయిలో ఎప్పుడూ బలంగా లేని బీజేపీ ఈ సారి కొన్ని జిల్లాల్లో మంచి ఫలితాలు చూపించింది. ఐదారు వందల పంచాయతీల్లో బీజేపీ మద్దతుదారులు అయిన సర్పంచ్‌ల విజయం మిగతా 4వ పేజీలో

## భవిష్యత్తు గెలుపునకు భువనగిరి నుంచే పునాది

**యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో బీఆర్ఎస్ కు పూర్వ వైభవం ఖాయం.**

**తల్లి పాలిచ్చే బర్రెను వదిలి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుంది కాంగ్రెస్ పాలన**

**ప్రజా బలంతో పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీఆర్ఎస్**

**జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**దశ, యదాద్రి:**


యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ మిగతా 4 లో



**పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే..**

## నో పెట్రోల్.

**పాత వాహనాలకూ నో ఎంట్రీ.. అమల్లోకి కఠిన ఆంక్షలు.**



## గాంధీభవన్ నుంచి ... నిరసన ర్యాలీ

**అడ్డుకున్న పోలీసులు..పలువురి అరెస్ట్.**

**గాంధీభవన్ గేట్లు మూసేసిన పోలీసులు.**

**దశ, హైదరాబాద్ :**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీను ఇడి కేసులతో వేధిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయుకులు ధర్నా తల పెట్టారు. వివిధ జిల్లాల నుంచి గాంధీభవన్ కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. గాంధీభవన్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించారు. నిరసన పాల్గొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. గాంధీభవన్ గేట్లు పోలీసులు మూసేయడంతో గాంధీభవన్ గేట్లు దాటేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు.కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మిగతా 4 లో

# ఇక సర్కారీ మెట్రో..

- మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం.
- ఎల్ అండ్ టికి మెట్రోపై 13,000 కోట్ల అప్పును స్వీకరించనున్న రాష్ట్ర ప్రభుత్వం.
- రూ.2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ప్రతిపాదన .




**దశ, హైదరాబాద్:**

హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు.



**10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు..**

- హైదరాబాద్ లో ఒక్కసారిగా అలజడి.
- రేయి–పగలు తేడా లేకుండా హత్యలు.

దశ
నిజం.. నిర్భయంగా..





## బీఆర్ఎస్ బస్తీబాట సన్నాహక సమావేశం

**దశ, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ బస్తీ బాట సన్నాహక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్ హాజరై నాయకులు కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈనెల 20 తారీకు నుంచి ఆమనగల్లు అభివృద్ధికి అన్ని వార్డులలో ప్రజల సలహా, సూచనల మేరకు రాజకీయాలకు అతీతంగా టిఆర్ఎస్ నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా పార్టీ కూడా బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో "కాంగ్రెస్" ప్రభంజనం సృష్టించింది

- ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం
- తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ
- జిల్లాలో 70 శాతం పంచాయతీలు క్లీన్ స్వీప్.. శ్రేణుల్లో ఉత్సాహం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ఆయువు పట్టని పేర్కొన్నారు.

రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాదని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా కుట్రలతో వ్యవహరించిందని కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.

ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

**కార్యకర్తలకు భరోసా.. 'నేనున్నానంటూ' హామీ**

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

**హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), ఆదినారాయణ (అశ్వారావుపేట), రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

- ఎమెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




**దశ, ఆమనగల్లు :** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసంలో ఇటీవల రెండో విడుత పల్లె పోరులో సర్పంచి, ఉప సర్పంచిగా ఎన్నికైన రాజేశ్వరి,విజయ్ రాథోడ్ పాలక వర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందన్నారు.పల్లెల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలన్నారు.పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మల్లేష్, ప్రేమి, హన్మ,జయందర్,భాస్కర్, సీతరాం,కవిత,మణిపాల్,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ టియుహెచ్ యూనివర్సిటీ కోచ్ గా మోక్తాల నరసింహ నియామకం




**దశ, ఇబ్రహీంపట్నం:** జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఉమెన్ మహిళల వాలీబాల్ కోచ్ మరియు మేనేజర్ గా మోక్తాల నరసింహ నియామకం అయ్యారు. ఈనెల 15 నుండి 19 వరకు తమిళనాడులోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ 2025 __ 26 వాలీబాల్ ఉమెన్ టోర్నమెంట్ కు మోక్తాల నర్సింహ ను జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ హైదరాబాద్ మహిళల వాలీబాల్ జట్టుకు కోచ్ , మేనేజర్ గా నియామకం అయ్యాడు. శ్రీ ఇందు కళాశాల విద్యార్థులు స్వాత్విక ,కావ్యశ్రీలు ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. కోచ్ నర్సింహ శ్రీ ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇబ్రాహీంపట్నంలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈయన నియకంపట్ల కళాశాల యాజమాన్యం ఆర్ వెంకట్ రావు చైర్మన్ , ప్రిన్సిపల్, అధ్యాపకులతో పాటు క్రీడాభిమానులు అతనికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ, ఈడీ వేధింపులు ఆపాలి

- సూర్యాపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బిజెపి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ, ఈడీ వేధింపులు ఆపాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావులు డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని BJP కార్యాలయం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టిన పెట్టుబడులు గాంధీ కుటుంబాల ఆస్తులమ్మి పెట్టినవే అన్నారు. కాంగ్రెస్ ను దేశంలో లేకుండా చేసేందుకు బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ కక్షపూరితంగా కుట్ర చేస్తుండని ధ్వజమెత్తారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టిన పెట్టుబడులు ప్రభుత్వానివని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాశి రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ప్రయత్నం బిజెపి చేస్తుందన్నారు. గాంధీ కుటుంబాలకు నేడు సెంటు భూమి లేదని పత్రికలో పెట్టిన పెట్టుబడులను బూచిగా చూపే ఈడిని ఉసిగొలిపి వేధింపులకు పాలు చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను విస్మరించింది

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కాంగ్రెస్ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జనం బాట కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న కవిత మాట్లాడుతూ తెలంగాణలో గ్యారంటీల అమలు ఏది అంటూ ప్రశ్నించారు. పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్లు ఇంతవరకు ఇవ్వడం లేదన్నారు. ఫ్రీ కరెంట్ అందరికీ వస్తలేదని చెప్పారు. భర్త చనిపోయిన వారికి పదేళ్లుగా పెన్షన్ రావడంలేదని అన్నారు. జనం బాటలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో అసలు గుర్తులే ఉండవన్నారు. పరిచయాలను మనిషిని చూసి ఓట్లు ఓట్లు వేస్తారని చెప్పారు.

గ్రామస్తులకు ఎవరు పనిచేస్తారో వారిని ప్రజలు గెలిపించుకుంటారని పేర్కొన్నారు. గుర్తులు లేకుండా ఉన్న ఎలక్షన్స్ ను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. దీనికి కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లు మేము గెలిచామంటూ గొప్పలకు పోతున్నారని మండిపడ్డారు. గెలిచిన సర్పంచులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే ప్రజలే తిరగబడే పరిస్థితి ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ఇక్కడ నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇల్లందులో ఉన్న హజ్రత్ నాగుల్ మీరా దర్గా విషయంలో ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వాళ్లు చాలా ఇబ్బందులు పెడుతున్నారని ఇది మానుకోవాలన్నారు. ఇక్కడ జరిగే ఉర్సు కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని కానీ కనీస సౌకర్యాలు కూడా కల్పించటం లేదన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు దర్గా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇక్కడే రాముల వారి ఆలయం కూడా ఉందన్నారు. ఇక్కడకు వచ్చిన వారంతా రాముల వారి ఆలయం, దర్గాను సందర్శిస్తున్నారని ఇది హిందూ ముస్లింల ఐక్యతకు చక్కని ఉదాహరణ అన్నారు. దర్గా వద్ద పర్మినెంట్ స్ట్రక్చర్ లు కట్టుకునేందు మంత్రులు పర్మిషన్ ఇవ్వాలన్నారు. ఆడవాళ్లకు ఇబ్బంది లేకుండా సౌక్యర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ స్పీకర్ నిర్ణయం సరిగ్గా లేదన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌లకు కౌన్సెలింగ్

**దశ, బాలాపూర్ :** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ లకు ఎసిపి జానకిరెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 57 మంది పై రౌడీ షీట్ ఉన్నట్టు ఎసిపి తెలిపారు. వివిధ కేసుల్లో వారిపై రౌడిషీట్ ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. రౌడిషీటర్ ల కదలికలను తమ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటారని అన్నారు. ఎవరిపైఅయితే రౌడిషిట్ ఉందోవారు ప్రవర్తన మార్చోకోవాలని సూచించారు. ప్రవర్తన మార్చుకోకుండా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమొదు చేస్తామన్నారు. రాత్రి పది దాటిన తర్వాత బయట తిరగొద్దనారు. తమ కుటుంబాలతో కలిసి నూతన జీవితాన్ని గడపాలని ఏసీపీ బాలపూర్ జనకి రెడ్డి బాలాపూర్ సీఐ పి.సుధాకర్ అన్నారు.

## 24% హెచ్ఆర్ఏ ఉత్తర్వులకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు


- రంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ హర్షం



**దశ, రంగారెడ్డి :** 11 శాతం నుంచి 24 శాతానికి పెంచుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంపై రంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలిపినట్లు జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా టీజీఓ కార్యవర్గ సమావేశంలో, 24 శాతం హెచ్ఆర్ఏ పెంపుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలపాలని, అలాగే ఈ విషయంలో సహకరించిన టీజీఓ సెంట్రల్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా రిటైర్మెంట్ అనంతరం ఖాళీ అయిన అసోసియేట్ అధ్యక్ష పదవికి నూతనకంటి వెంకట్‌ను అసోసియేట్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు.ఇక జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఐడిఓసి, కొంగరకలాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఉద్యోగులకు హెచ్ఆర్ఏను 11 శాతం నుంచి 24 శాతానికి పెంచుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం చొరవతోనే సాధ్యమైందని, అందుకు సంఘం పట్ల రంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.మూడు సంవత్సరాలుగా ఆర్థిక నష్టంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఐడిఓసి, కొంగరకలాన్ ఉద్యోగులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చిందని పేర్కొంటూ, తక్షణ చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనకంటి వెంకట్, శాంతి శ్రీ, అనిత, రాకేష్, సైదమ్మ, పద్మావతి, బాలరాజ్ గౌడ్, బాలేశ్వరి, మసూద్ అలీ, పావని తదితరులు, ఐడిఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

- విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు
- కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో జిల్లా లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 8 కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించనున్నారని తెలిపారు. పోటీల ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించబడుతుందని తెలిపారు. మొదటిరోజు పోటీలు ముఖ్య అతిథులచే ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. రెండు రోజుల పాటు వివిధ జట్లు వ్యక్తిగత క్రీడా ఈవెంట్లు నిర్వహించనున్నాయని తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలను ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు కొత్తగూడెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు.

దశ
నిజం.. నిర్భయంగా..

03
శుక్రవారం
19-12-2025
WWW.
DASHANEWS
.COM




## జిల్లాస్థాయి జాతీయ పెన్షనర్ల దినోత్సవం

**దశ నడిగూడెం:** జాతీయ పెన్షనర్ల దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం నాడు నడిగూడెం మండలానికి చెందిన సీనియర్ పెన్షనర్లు అలుగుపల్లి అప్పారెడ్డి, వేపూరి రాములు జిల్లా శాఖ పక్షాన సన్మానించడం జరిగింది. జిల్లా శాఖ అధ్యక్షులు బొల్లు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య , జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్ పాల్గొని సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్యాంసుందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శ హమీద్ ఖాన్ జిల్లా అధ్యక్షులు కె రవీందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె రవీందర్ రెడ్డి, టీ లక్ష్మి కాంత్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ జి అనంత రాములు, నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎం డి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి యల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, కోదాడ యూనిట్ అధ్యక్షులు పందిరి శ్రీ వేనే పల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువర ప్రసాద్, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా
# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి శూన్యం

- భద్రాద్రి జిల్లాకు 600కు పైగా పడకల ఆసుపత్రి అవసరం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 600కు పైగా పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కావాల్సిందని ఇందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కృషి చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కల్వకుంట్ల కవిత గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా కవిత డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో ఉన్న సదుపాయాలు సమస్యలు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు, మందులు, వసతుల కొరత ఉన్న సరే డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది పేషెంట్లకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలు లేకపోవటంతో ఆస్పత్రిలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. కొత్తగూడెం లాంటి ప్రాంతానికి 600 కు పైగా పడకల హాస్పిటల్ అవసరం ఉందని కానీ ఇక్కడ పాత హాస్పిటల్ నే విస్తరించుకుంటూ పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ వైద్య పరంగా పూర్తిస్థాయిలో సరైన సౌకర్యాలు లేవన్నారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ లాంటి వాటికి ఎంజీఎంకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఆలోచన చేసి కొత్తగూడెంలో 600కు పైగా పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పిడియాట్రిక్ విభాగంలో తొమ్మిది మంది డాక్టర్లు అవసరమైతే ఇద్దరే ఉన్నారని మరికొందరిని నియమించాలన్నారు. ఎక్స్ రే, ఎమ్ఆర్ఐ స్కాన్ లు పెట్టేందుకు కూడా స్థలం లేదన్నారు. కేర్ టేకర్స్ సెక్యూరిటీ శానిటేషన్ స్వీపర్లు క్లీనర్లు ఉన్నారని వాళ్లకు ఉద్యోగ భద్రత లేదన్నారు. కనీసం హెల్త్ పాలసీ కూడా లేదని వాపోయారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వారంతా పనిచేశారు కానీ ఎలాంటి ఎదుగుదల వారికి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇక్కడున్న ముగ్గురు మంత్రులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయంలో చొరవ తీసుకొని పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి సిబ్బందికి షోకాజు నోటీసులు

- జారీ చేసిన కలెక్టర్ హనుమంత రావు



**దశ, యాదాద్రి భువనగిరి:** అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన 19 మందికి అలాగే సమయ పాలన పాటించని 63 మంది యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకాజు నోటీసులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మూడు గంటల పాటు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విధులకు హాజరు కానీ వారిపై కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఆస్పత్రిలో వివిధ అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉండడంతో కాంట్రాక్టర్‌పై అలాగే ఆస్పత్రిలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడంపై సంబంధిత శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డు కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎన్ సి యు, పీడియాట్రిక్, పోస్ట్ డెలివరీ, డెలివరీ విభాగాల సిబ్బంది పనితీరును పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి పేరు మార్పు ఎందుకు ?

- ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి

**దౌల్తాబాద్, దశ:** ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అత్యంత దారుణమని సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రామీణ్ వీబీ జీరామ్‌జీ బిల్లు2025తో



రాష్ట్రాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతుందని మల్లు ఆందోళన వ్యక్తం చేశారు.నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాలకు షరతులు విధించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ కొత్త బిల్లు ద్వారా ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉపాధి పథకానికి ఇచ్చే నిధులను కేంద్రం భారీగా తగ్గిస్తోందని విమర్శించారు. కేవలం మెజార్టీ ఉందన్న అహంకారంతోనే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.ఈ బిల్లును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, కేవలం నాలుగు గంటల చర్చతోనే ముగించాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ తన సంకుచితత్వాన్ని చాటుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ పేదల బతుకుదెరువుకు ఆధారమైన పథకానికి తూట్లు పొడిచేలా ఎన్డీయే ప్రభుత్వం వ్యవహరిస్తోందని దీనిపై కాంగ్రెస్ పార్టీ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం

- మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి




**దశ, సూర్యాపేట :** ప్రజలు తమ ఇంటి పరిసరాలు, పని చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరమైన జీవితం పొందగలుగుతారని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన విద్యార్థినిలతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పరిశుభ్రత కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా భావించి స్వచ్ఛతను పాటించాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, తడి చెత్త, పొడి చెత్తను వేరుచేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాల్లో చెత్త నిల్వ లేకుండా చూసుకోవడం వంటి అంశాలు వివరించారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, కాలానుగుణ జ్వరాలు నివారించవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, కళాశాలలు స్వచ్ఛతకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిశుభ్రత ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## న్యూయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- డీసీపీ యోగేష్ గౌతమ్



**దశ, మొయినాబాద్:** నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే వేడుకలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనీ దేవి గార్డెన్ లో మొయినాబాద్ మున్సిపల్, మండల పరిధిలోని ఆయా గ్రామాల ఫామ్ హౌస్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలు బాధ్యతాయుతంగా చట్టబద్ధంగా, సురక్షితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. వేడుకల్లో పరిసర ప్రాంతాల్లో ఎలాంటి మత్తుపదార్థాల వినియోగం నిల్వ లేదా విక్రయం జరగకూడదని, నిర్వాహకులకు డీసీపీ యోగేష్ గౌతమ్ సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఏ విధమైన అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వేడుకల్లో డ్రగ్స్ అరికట్టే పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా మద్యం సరఫరా చేయరాదని, 21 ఏళ్లలోపు ఉన్న మైనర్లకు మద్యం అందించడం అశ్లీల నృత్యాలు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించరాదని, వేడుకల్లో పటాకులు ఆయుధాలు ప్రమాదకర ప్రదర్శనలు పూర్తిగా నిషేధమని తెలిపారు. ఈ వేడుకల్లో ఏ విధమైన నష్టం లేదా అసౌకర్యానికి నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే నేషనల్ హెరాల్డ్ కేసు

- డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న
- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ధర్నా

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** రాహుల్ గాంధీ కుటుంబాన్ని అబాసు పాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని దీనిలో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసు పెట్టారని డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న ఆరోపిస్తూ మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఇడి దాఖలు చేసిన ఛార్జిషీటును ఢిల్లీ కోర్టు స్వీకరించడానికి నిరాకరించడం పట్ల భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ది కోసం, కాంగ్రెస్ అగ్రనేతలను అభాసుపాలు చేయడం కోసం ఇలాంటి నీచ సంస్కృతికి తెర లేపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లు తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తూ భద్రాద్రి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యం అని కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే దీనిని దాఖలు చేశారన్నారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపదెబ్బ లాంటిదన్నారు. భవిష్యత్తులో ప్రజలను వేధించబోమని పేర్కొంటూ వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుందనీ కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చిందని సత్యం గెలిచిందనీ కోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, ఆళ్ళ మురళి, బేతంపూడి సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్, సుజాతనగర్ మండల పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, జయప్రకాష్, కున్సోతు కిషన్, కసనబోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.






ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు & వార్డు మెంబర్లు రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దానికి వారి పూర్తి సహకారం ఉంటుందని సూచించారు.

-(దశ, ఇబ్రహీం పట్నం)

## మాటలు కాదు చేతలతో పాలన చేస్తా: నూతన సర్పంచ్ రాజక్క

**దశ, కొమురం భీం ఆసిఫాబాద్ :** సిర్పూర్(టీ) మండలం పారిగాం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా వెలువడింది. మార్పు కావాలన్న గ్రామ ప్రజల ఆకాంక్షకు ప్రతీకగా చనకపురి రాజక్క (లావణ్య) నూతన సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు.


ఈ విజయం ఒక్క వ్యక్తికి మాత్రమే కాదు... పారిగాం గ్రామ భవిష్యత్తుకు ఇచ్చిన ప్రజల ముద్రగా మారింది.గ్రామంలోని ప్రతి గల్లీ, ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావిస్తూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం కావాలన్న ఆలోచనతో ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ గెలుపు. మాటలకే పరిమితమైన పాలన



కాదు... పని చేసి చూపించే సర్పంచ్ కావాలన్న ఆశకు రాజక్క ప్రతిరూపంగా నిలిచారు.

**అధికారం కాదు... సేవే సర్పంచ్ లక్ష్యం**

సర్పంచ్ అంటే కుర్చీ కాదు ప్రజల బాధ్యత" అనే ఆలోచనతో పాలన సాగిస్తానని రాజక్క (లావణ్య) స్పష్టం చేశారు. ప్రతి నిర్ణయం గ్రామసభలో చర్చించి ప్రజల భాగస్వామ్యంతో తీసుకుంటానని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిగాం గ్రామాన్ని మండలానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పేర్కొన్నారు.



## గాంధీభవన్ నుంచి ...నిరసన ర్యాలీ

**మొదటి పేజీ తరువాయి**
ర్యాలీలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య టీపీసీసీ జనరల్ సెక్రటరీ సంధ్యా రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. గాంధీ భవన్ నుంచి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన సమయంలో, పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో సంధ్యా రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను గమనించిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి, సంధ్యా రెడ్డికి దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# పంచాయితీ విన్నర్ కాంగ్రెస్



**మొదటి పేజీ తరువాయి**
సాధించారంటే చిన్న విషయం కాదు. కానీ బీజేపీ ఇచ్చుకున్న హైప్‌కు.. ఆ తర్వాత వచ్చిన ఫలితాలకు మాత్రం పొంతన లేదు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలోనూ విజేతగా నిలిచింది. రెండేళ్ల పాలన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆ పార్టీ నాయకత్వానికి మోరల్ సపోర్టుగా ఉంటాయి. రేవంత్ రెడ్డి స్థానానికి మరింత బలం చేకూర్చాయి.

**విజయం వెనుక వ్యూహం సీఎం ఇమేజ్, సమన్వయం.**
పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయానికి కేవలం ప్రభుత్వ పాలన మాత్రమే కారణం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఇమేజ్ కూడా దోహదపడిందని గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీఎం నాయకత్వానికి తోడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న పటిష్టమైన సమన్వయమే ఈ మంచి ఫలితాలను సాధించి పెట్టిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలన విధానానికి పల్లె ప్రాంతాల ప్రజలు పట్టం కట్టిన విషయం ఈ ఫలితాల ద్వారా స్పష్టమవుతోందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు చేసింది. ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 30 శాతం సీట్లు దక్కలేదని ఇది ప్రతిపక్షాలపై ప్రజలకు విశ్వాసం లేదని చెప్పడానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విశ్లేషిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులపై కాంగ్రెస్ తన విశ్లేషణ వినిపిస్తోంది. స్వతంత్రంగా గెలిచిన వారిలో 90 శాతం మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అంటోంది. రెండు వేలకుపైగా గ్రామాల్లో రెబెల్స్ పోటీ చేశారని,గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉన్న ప్రజాదరణకు ఇదే నిదర్శనమని అంటున్నారు. ప్రస్తుతం గెలిచిన ఈ స్వతంత్రుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ గూటికి వస్తారని చెబుతోంది. వారి రాకతో 75 శాతానికిపైగా పంచాయతీలు తమ పార్టీవే అవుతాయని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు చేస్తున్న కృషి, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా మంత్రివర్గం పని చేస్తుండటం కూడా ఈ విజయానికి కారణాలని టీపీసీసీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్.**
వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చునని కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మున్సిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే తొలుత మున్సిపల్, ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

## అత్తాఅల్లుళ్లు.. ఇద్దరు ఉప సర్పంచే..!

**అభినందిస్తున్న రెండు గ్రామాలు ప్రజలు.**



**మొదటి పేజీ తరువాయి**
దశ ఎల్లారెడ్డిపేట :ఆ జంట గ్రామాల్లో అత్తాఅల్లుళ్లు ఉప సర్పంచులు అయ్యారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ కు చెందిన న్యాయవాది కొండాపురం వెంకట్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి రాజుపై 100 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈయన అత్తమ్మ గొల్లపల్లికి చెందిన పొన్నాల మనమ్మ వార్డు మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నికై ఉప సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. ఇక రెండు గ్రామాల్లో అత్తాఅల్లుళ్లు ఉప సర్పంచ్లుగా ఎన్నికవ్వడం సర్వత్రా ఆసక్తిని నెలకొల్పింది.

## ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ అమ్మకాలు.




**దశ, న్యూ ఢిల్లీ:** : హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో "అక్స్ లే" తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే "అక్స్ లే" వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.


## భవిష్యత్తు గెలుపునకు భువనగిరి నుంచే పునాది

**మొదటి పేజీ తరువాయి**
ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే.. నో పెట్రోల్.

**పాత వాహనాలకూ నో ఎంట్రీ.. అమల్లోకి కఠిన ఆంక్షలు.**



**దశ, న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం గురువారం ఉదయం ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక 358 వద్ద నమోదైంది.తీవ్ర కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రాప్ IV కింద కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగా నేటి నుంచి కాలుష్య నియంత్రణ పత్రం లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపరు. పాత వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశం నిషేధించారు. బీఎస్6 కంటే తక్కువ ప్రమాణాలు ఉండే ఢిల్లీయేతర ప్రైవేట్ వాహనాలను రాజధానిలోకి అనుమతించరు.'ఢిల్లీయేతర నాన్BS6 వాణిజ్య, ప్రైవేట్ వాహనాలను బార్డర్ వద్ద తనిఖీలు చేస్తున్నాము. కాలం చెల్లిన పాత వాహనాలను రాజధానిలోకి అనుమతించడం లేదు. నిబంధనలు ఉల్లంఘించి నగరంలోకి ప్రవేశిస్తే..రూ.20 వేలు జరిమానా విధిస్తాం. అదేవిధంగా కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రం లేని డ్రైవర్లకు కూడా జరిమానా విధిస్తున్నాము' అని ఢిల్లీ రవాణా శాఖ అధికారి దిలీప్ తెలిపారు.నిత్యం పొరుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి దాదాపు 15 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రభుత్వ నిర్ణయంతో 12 లక్షల వాహనాలపై ప్రభావం పడనుంది. మరోవైపు గ్రాఫ్ ఫోర్ నిబంధనల నేపథ్యంలో ఒకటి నుంచి ఐదో తరగతుల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించాం.

**దశ, హైదరాబాద్:** wపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.సిఎం ప్రజాపాలన ఏర్పడి రెండేళ్లు పూర్తైందని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోను కాంగ్రెస్ ను ఆశీర్వదించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మొత్తం 8,335 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ గెలిచిందని, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కూటమికి 33 శాతం సీట్లు వచ్చాయని, 94 నియోజక వర్గాల పరిధిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయని, 87 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ మెజార్టీ సాధించిందని అన్నారు. రాష్ట్రంలో 12 వేలకు పైగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. బిఆర్ఎస్ 8 నియోజక వర్గాల్లో మాత్రమే మెజార్టీ సాధించిందని, ముథోల్ నియోజక వర్గంలో బిజెపి అధిక స్థానాలు గెలిచిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజక వర్గాల్లో ఆధిక్యం సాధించామని, రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించిందని అన్నారు. పేదలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలే తమ విజయానికి కారణమని కొనియాడారు. 7,527 గ్రామ పంచాయితీలను కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, 808 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారని, పంచాయతీ పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండి.. ప్రజలకు చేరువగా ఉండి విజయం సాధించామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు

**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో వరుస హత్యలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు చోటు చేసుకోవడం కలకలం రేపింది. రేయి-పగలు తేడా లేకుండా జరుగుతున్న ఈ హత్యలు, నగరంలో శాంతి భద్రతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ హత్యలు నడిరోడ్డుపైనే జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ హత్యలలో ఎక్కువ శాతం ప్రతీకార దాడులే కావడం గమనార్హం. పాత కక్షలు, వ్యక్తిగత విరోధాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, పరువు హత్యలు వంటి కారణాలతో నిందితులు హత్యలకు పాల్పడుతున్నారు. ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాల్లో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కత్తులు, తుపాకులు వంటి ఆయుధాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ తెచ్చుకుంటున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.ఈ 9 హత్యల కేసుల్లో మొత్తం 32 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 1న ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మగు సింగ్ (58) హత్య జరిగింది. క్షుద్ర పూజలు చేస్తున్నాడనే అనుమానంతో ముగ్గురు నిందితులు అతడిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 4న రెయిన్ బజార్‌లో జునైద్ (35) హత్య జరిగింది. ప్రతీకార చర్యలో భాగంగా యాకుత్‌పురా వద్ద జునైద్‌పై దాడి చేసి, ఆరుగురు నిందితులు హత్య చేశారు. డిసెంబర్ 7న చంద్రన్నగుట్టలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. 11 ఏళ్ల బాలుడు అజ్మత్‌ను అతని సవతి తండ్రి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9న జవహర్ నగర్‌లో రియాల్టర్ వెంకటరత్నం (57)ను నడిరోడ్డుపైనే కత్తులు, తుపాకులతో దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.డిసెంబర్ 10న అమీన్పూర్‌లో పరువు హత్య ఘటన కలకలం రేపింది. శ్రవణ్, జ్యోతిని హత్య చేసిన కేసులో యువతి కుటుంబ సభ్యులే నిందితులుగా తేలగా, ముగ్గురిని అమీన్పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అదే రోజు కమాటిపురలో అరవింద్ బోస్లే (30) హత్య జరిగింది. వివాహేతర సంబంధమే కారణంగా ఈ హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డిసెంబర్ 14న టోలిచౌకిలో ఇర్ఫాన్ (24) అనే ఆటో డ్రైవర్‌ను వివాహేతర సంబంధం ఆరోపణలతో ముగ్గురు నిందితులు హత్య చేశారు. తాజాగా డిసెంబర్ 17న బాలాపూర్‌లో మరో హత్య జరిగింది. మద్యం మత్తులో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ముర్షిద్ (19) అనే యువకుడిని అబ్దుల్లా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. వరుస హత్యల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు గస్తీ పెంచి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఇక సర్కారీ మెట్రో..

**మొదటి పేజీ తరువాయి**
హైదరాబాద్‌లో మెట్రో హోల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ.2,000 కోట్లు వన్‌టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు.

## ఇక రయ్ రయ్..టోల్‌గేట్లు ఉండవ్..

**టోల్ గేట్ల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు.**




**దశ, ముంబై:** వాహనదారులకు ఇది గుడ్ న్యూస్. ఇక మీరు వాహనంపై వెళ్లేటప్పుడు టోల్ గేట్ల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఇక రయ్ రయ్ అంటూ నాన్ స్టాఫ్‌గా దూసుకెళ్లిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ ద్వారా కూడా నగదు అవసరం లేకుండా డైరెక్ట్‌గా టోల్ ఫీజు చెల్లించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల టోల్ గేట్ వద్ద వేచిచూసే సమయం భారీగా తగ్గింది. అయినా పండుగల రద్దీ సమయంలో వాహనదారులు ఎక్కువగా ఉంటారు. ఇలాంటి సమయంలో ఫాస్టాగ్ స్కానర్ ద్వారా పేమెంట్ ప్రక్రియ పూర్తి చేసుకుని వెళ్లాలంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు దీనికి కూడా చెక్ పడింది. ఇక మీరు టోల్ గేట్ల దగ్గర ఒక్క నిమిషం కూడా ఆగాల్సిన అవసరం ఉండదు.ఫాస్టాగ్ ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ ఆధారిత మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ కలెక్షన్ సిస్టమ్ త్వరలో రాబోతుంది. ఈ సిస్టమ్ ద్వారా టోల్ గేట్ దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. రోడ్లపై కొన్ని చోట్ల కెమెరాలతో కూడిన ప్రత్యేక స్ట్రక్చర్లు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు నెంబర్ ప్లేట్లను స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా టోల్ కట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల మీరు ఒక్క నిమిషం కూడా ఎక్కడా ఆగే పని ఉండదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 11 టోల్ ప్లాజాల్లో ఈ తరహాలో పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చే అవకాశముంది.ఆటోమేటిక్ పేమెంట్స్ స్వీకరించే కాంట్రాక్ట్‌ను పలు టోల్ ప్లాజాల వద్ద జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ మేరకు ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. డెడికేటెడ్ షార్ట్ రేంజ్ కమ్యూనికేషన్‌తో పాటు డియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ టెక్నాలజీలతో కలిసి ఈ కొత్త టోల్ వ్యవస్థ పనిచేస్తుంది. రానున్న రోజుల్లో ఈ కొత్త టోల్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని తెలుస్తోంది. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా కానుంది.